# గ్వాటెమాలా విదేశాంగ మంత్రి భారత్ పర్యటన (అక్టోబర్ 15, 2014)

అక్టోబర్ 15, 2014

గ్వాటెమాలా విదేశాంగ మంత్రి శ్రీ కార్లోస్ రౌల్ మోరలెస్ మొస్కోసొ అక్టోబర్ 14-15, 2014 ల మధ్య భారత్ లో పర్యటించారు. 15 అక్టోబర్ 2014 న ఆయన భారత విదేశాంగ మంత్రిని కలిశారు. ఇద్దరు మంత్రులు ఇరు దేశాల ద్వైపాక్షిక బంధానికి సంబంధించిన అన్నీ విషయములు – రాజకీయ, ఆర్థిక, వ్యాపార, కాన్సులర్ మరియు సాంస్కృతిక – చర్చించారు. వారు భారత్ మరియు కమ్యూనిటీ ఆఫ్ లాటిన్ అమెరికన్ కరిబ్బేయన్ స్టేట్స్ (CELAC) మరియు సెంట్రల్ అమెరికన్ ఇంటెగ్రేషన్ సిస్టమ్ (SICA) కొనసాగుతున్న సంబంధాల గురించి కూడా చర్చించారు.

గ్వాటెమాలా లో వున్న కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు గ్వాటెమాలా ప్రభుత్వము చేస్తున్న సహాయ కార్యక్రమములకు భారత విదేశాంగ మంత్రి US $ 200,000 ఆర్థిక సహాయమును ప్రకటించారు.

ప్రస్తుత గ్వాటెమాలా విదేశాంగ మంత్రి పర్యటన, అక్టోబర్ 15-16, 2014 ల మధ్య భారత్ లో జరుగుతున్న భారత్-LAC ఇన్వెస్ట్మెంట్ కాంక్లేవ్ కోసం విచ్చేసిన గ్వాటెమాలా ఆర్థిక మంత్రి శ్రీ సేరిఓ డే ల టోర్రే మరియు వారితో పాటు వచ్చిన బిజినెస్ దేలెగేషన్ పర్యటన ఒకే సమయములో జరుగుతున్నవి. గ్వాటెమాలా ఆర్థిక మంత్రి మరియు ఆర్థిక ఉప మంత్రి శ్రీ రోడ్రిగో వియల్మాన్ కూడా ద్వైపాక్షిక సమావేశములలో పాల్గొన్నారు. భారత్-LAC ఇన్వెస్ట్మెంట్ కాంక్లేవ్ లో గ్వాటెమాలా నుండి ఉన్నత స్థాయి దేలెగేషన్ మరియు వారితో వచ్చిన గ్వాటెమాలా బిజినెస్ దేలెగేషన్ పాల్గొన్న తీరు రెండు దేశాల బంధమును మరింత గట్టిపరచగలదు.

న్యూ ఢిల్లీ

అక్టోబర్ 15, 2014